క్లుప్తంగా

ఎన్నికల విధుల నుంచి టీచర్లను మినహాయించాలి


వినతిపత్రం అందిస్తున్న నాయకులు

జగిత్యాల: త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల విధుల నుంచి అనారోగ్యంతో ఉన్న ఉపాధ్యాయులకు ఎన్నికల విధుల నుంచి మినహాయించాలని అదనపు కలెక్టర్ రాజాగౌడ్‌కు పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆనందరావు, యాళ్ల అమర్‌నాథ్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులు, అంగవైకల్యం, గర్భిణులు, చంటి పిల్లలున్న మహిళా ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని కోరారు.

సాదాబైనామా దరఖాస్తులపై విచారణ


వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

కథలాపూర్: మండలంలోని భూషణరావుపేట, పోసానిపేట, అంబారిపేట, తుర్తి గ్రామాల్లో సాదాబైనామా దరఖాస్తులను శనివారం రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టారు. 2020 సంవత్సరంలో భూమి సమస్యల పరిష్కారం కోసం సాదాబైనామాలో దరఖాస్తు చేశారు. ఈ దరఖాస్తులపై రెవెన్యూ అధికారులు గ్రామాల్లోకి వెళ్లి దరఖాస్తుదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డెప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్‌ఐ నాగేశ్, జీపీవోలు పాల్గొన్నారు.

ఆలయ చైర్మన్‌కు అభినందన

కొడిమ్యాల: జగిత్యాల రూరల్ మండలం పొలాస శ్రీ పౌలస్తేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ నియమితులైన మర్రిపెల్లి కొండల్ రావును శనివారం పలువురు సన్మానించారు. మండలంలోని నాచుపల్లిలోని బృందావనం రిసార్ట్‌లో శనివారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, మాజీ సర్పంచ్ పునుగొట్టి కృష్ణారావు, మల్యాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, తదితరులు సన్మానించారు.

ఆలయాల నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజలో పాల్గొన్న వీడీసీ సభ్యులు

కథలాపూర్: మండలంలోని బొమ్మెనలో పోచమ్మ, మహాలక్ష్మీ ఆలయాల నిర్మాణానికి శనివారం భూమిపూజ నిర్వహించారు. ఈ రెండు ఆలయాలను గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్మించనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు వైద్య శిబిరం


రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

సారంగాపూర్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో శనివారం వివిధ విభాగాలకు చెందిన ప్రత్యేక వైద్యులతో (స్పెషలిస్టులు) వైద్యశిబిరం నిర్వహించారు. స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ డీఎంహెచ్‌వో(డెర్మటాలజిస్ట్) డాక్టర్ శ్రీనివాస్, జనరల్ మెడిసిన్ డాక్టర్ నిఖిత, పిల్లల వైద్యనిపుణురాలు డాక్టర్ సాయి ప్రణీత, మండల వైద్యాధికారి డాక్టర్ రాధారెడ్డి, సీహెచ్‌వో కుద్దూస్ 138 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

ధాన్యం కొనుగోళ్లు సాఫీగా సాగేలా చర్యలు

సారంగాపూర్: సారంగాపూర్ సహకారం సంఘం ఆధ్వర్యంలో ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సంఘ పరిధిలోని రైతులు అధికారులను కోరారు. శనివారం సంఘ సర్వసభ్య సమావేశం సంఘ అధ్యక్షుడు ఏలేటి నర్సింహ్మారెడ్డి అధ్యక్షతన జరిగింది. సంఘం ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడానికి తీర్మానించారు. సమావేశంలో విండో సీఈవో లైశెట్టి శివ, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.



వాడంతా సందడే


బతుకమ్మ పండుగ వచ్చిందంటే చాలు వాడ వాడంతా సందడిగా మారుతుంది. చుట్టుపక్కల వారితో కలిసి షాపింగ్, సాయంత్రం బతుకమ్మ ఆటలతో ఈ తొమ్మిది రోజులు తొమ్మిది గంటల్లా గడిచిపోతుంది. అందరూ అందరితో కలిసి ఆడిపాడే బతుకమ్మ అంటే నాకెంతో ఇష్టం.

– కైరి వాణి, జగిత్యాల

బతుకమ్మలో ఆరోగ్య రహస్యం


ప్రకృతి ఒడిలో లభించే తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను చూడటం, ఆడటం ద్వారా పాజిటివ్ ఎనర్జీ వస్తుంది. బతుకమ్మ 9రోజులు పూలతో బతుకమ్మలను తీర్చిదిద్దడం సహజసిద్ధమైన పిండి వంటలతో వాయినాలు ఇచ్చుకోవడం, చప్పట్లు కొట్టడం, పాటలు పాడటం, స్టెప్స్ వేయడం అంతా మన పెద్దలు శాస్త్రీయ దృక్పథంతో రూపొందించారు.

– పదాల రిషితాప్రసాద్ వైద్య విద్యార్థిని, జగిత్యాల

మాటల్లో చెప్పలేని ఆనందం


బతుకమ్మ తెచ్చే పూల సంబురం వెలకట్టలేనిది. పిల్లా, పాప, చిన్నా పెద్ద అంతా ఒక చోట కలిసి ఆడి, పాడే బతుకమ్మ సంతోషం మాటల్లో చెప్పలేని గొప్ప అనుభూతి. బతుకమ్మ వచ్చిందంటే వాడవాడలన్నీ పండగ సందడితో ఉంటాయి.

– సరోజ, విశ్రాంత ఉపాధ్యాయురాలు

దుర్గామాతకు కుంకుమపూజలు


లక్ష్మీపూర్‌లో కుంకుమపూజలు చేస్తున్న మహిళలు


రాయికల్‌లో..


మల్లాపూర్‌లో బోనాలతో తరలివస్తున్న మహిళలు


సారంగాపూర్‌లో అమ్మవారి వద్ద దీపాలంకరణ

జగిత్యాల రూరల్/రాయికల్/గొల్లపల్లి/ఇబ్రహీంపట్నం/మల్లాపూర్/సారంగాపూర్/మల్యాల/మేడిపల్లి: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. దుర్గాదేవి పలుచోట్ల కాత్యాయినిగా, శ్రీ లలితాదేవీమాతగా, అన్నపూర్ణదేవి, లక్ష్మీదేవిగా, బాల త్రిపురా సుందరిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మల్లాపూర్‌లో అమ్మవారికి బోనాలు చేశారు. దుర్గామాత మండపాల్లో మహిళలు కుంకుమపూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. పలుచోట్ల భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు.


మెట్‌పల్లిలో బతుకమ్మ వేడుకలు


కోరుట్ల బస్టాండ్‌లో..


రాయికల్: బతుకమ్మతో మహిళలు


శ్రీదుర్గా దేవాలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ఘనంగా బతుకమ్మ సంబరాలు

కోరుట్ల/రాయికల్/మెట్‌పల్లి/మల్లాపూర్/కథలాపూర్: కోరుట్ల పట్టణంలో బతుకమ్మ పండుగ సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. కోరుట్ల బస్టాండ్‌లో ఆర్టీసీ మహిళా ఉద్యోగులు, రామకృష్ణ డిగ్రీ కళాశాలలో విద్యార్థినులు, అధ్యాపకులు బతుకమ్మ ఆడారు. రాయికల్ పట్టణంలోని ప్రణతి జూనియర్ కళాశాలలో శనివారం ముందస్తుగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. మల్లాపూర్ పీహెచ్‌సీలో శనివారం మండల వైద్యాధికారి, పీహెచ్‌సీ మెడికల్ అధికారి డాక్టర్ వాహిని, అధికారులు, ఏఎన్‌ఎంలు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. కథలాపూర్‌లో సెర్ప్ కార్యాలయంలో మండల మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మెట్‌పల్లి పట్టణంలోని మనోహ ర్ గార్డెన్‌లో శనివారం జ్ఞానోదయ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు.


మల్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మలతో వైద్యాధికారి డాక్టర్ వాహిని, సిబ్బంది


కోరుట్ల లో నివాళి అర్పించిన ఎమ్మెల్యే సంజయ్



మల్యాలలో నాయకుల నివాళి


రాయికల్‌లో..

కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళి



మల్లాపూర్, పెగడపల్లిలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పద్మశాలీ నాయకుల నివాళులు

కోరుట్ల/రాయికల్/మల్లాపూర్/మల్యాల/పెగడపల్లి: ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా జిల్లా లోని పలుచోట్ల ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు శనివారం నాయకులు నివాళి అర్పించారు. తెలంగాణా రాష్ట్ర సాధన కోసం జీవితాంతం కష్టపడి పోరాడిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని వక్తలు కొనియాడారు. కోరుట్లలో ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, కృష్ణారావు, బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురభి నవీన్, జిల్లా పద్మశాలీ సంఘం అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, మల్లాపూర్‌లో కిసాన్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రాయికల్‌లో మున్సిపల్ మాజీ చైర్మన్ మోర హన్మండ్లు, పలు చోట్ల పద్మశాలీ సంఘం నాయకులు నివాళులు అర్పించారు.

సర్పంచ్, ఎంపీటీసీ రిజర్వేషన్లు ఇవే..?

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం 29 గ్రామపంచాయతీలకు అధికారులు శనివారం రిజర్వేషన్లు ఖరారు చేశారు. అధికారిక ప్రకటనే ఉంది. అనంతారం, చర్లపల్లి,గుత్రాజ్‌పల్లి,కన్నాపూర్, హన్మాజీపేట,లక్ష్మీపూర్ (జనరల్ మహిళ) అంతర్గాం, బాలపల్లి, ధర్మారం,గుల్లపేట, కల్లెడ (బీసీ మహిళ) చల్‌గల్ జనరల్, గొల్లపల్లి జనరల్, హబ్సీపూర్ బీసీ మహిళ, హైదర్‌పల్లి బీసీ జనరల్, జాబితాపూర్ బీసీ జనరల్, కండ్లపల్లి ఎస్సీ జనరల్, మోరపల్లి బీసీ జనరల్, నర్సింగాపూర్ ఎస్సీ జనరల్, ఒడ్డెరకాలనీ జనరల్, పొలాస బీసీ జనరల్, పొరండ్ల ఎస్సీ జనరల్, సంగంపల్లి బీసీ జనరల్, తక్కళ్లపల్లి ఎస్సీ మహిళ, తాటిపల్లి బీసీ జనరల్, తిమ్మాపూర్ జనరల్, వంజరిపల్లి జనరల్, వెల్దుర్తి ఎస్సీ మహిళ స్థానాలు కేటాయించారు.

ఎంపీటీసీ స్థానాలు

అనంతారం జనరల్, అంతర్గాం బీసీ మహిళ, బాలపల్లి బీసీ జనరల్, చల్‌గల్ జనరల్ మహిళ, గుల్లపేట బీసీ మహిళ, హబ్సీపూర్ జనరల్, జాబితాపూర్ ఎస్సీ జనరల్, కల్లెడ జనరల్ మహిళ, లక్ష్మీపూర్ బీసీ జనరల్, మోరపల్లి ఎస్సీ మహిళ, నర్సింగాపూర్ బీసీ జనరల్, పొలాస బీసీ మహిళ, పొరండ్ల బీసీ జనరల్, తాటిపల్లి జనరల్ మహిళ, తిమ్మాపూర్ జనరల్, వెల్దుర్తి ఎస్సీ జనరల్‌కు కేటాయించారు.

అర్బన్‌లో...

జగిత్యాల అర్బన్ మండలం సర్పంచ్ స్థానాల్లో ధరూర్ బీసీ మహిళ, మోతె ఎస్సీ జనరల్, తిప్పన్నపేట జనరల్, హస్నాబాద్ జనరల్ మహిళ, అంబారిపేట ఎస్సీ మహిళ కేటాయించగా, ఎంపీటీసీ స్థానాల్లో ధరూర్-1 బీసీ జనరల్, ధరూర్-2 ఎస్సీ జనరల్, మోతె జనరల్ మహిళ, తిప్పన్నపేట జనరల్, హస్నాబాద్ బీసీ మహిళ కేటాయించారు.

రాయికల్ మండలంలో ..

రాయికల్: మండలంలో 12 ఎంపీటీసీ,32 గ్రామ సర్పంచు స్థానాలకు గాను రిజర్వేషన్లు ఖరారయ్యాయి.

ఎంపీటీసీ స్థానాలు: రామాజీపేట బీసీ మహిళ, కిష్టంపేట బీసీ జనరల్, ఇటిక్యాల బీసీ జనరల్, ఆలూరు బీసీ మహిళ, భూపతిపూర్ బీసీ జనరల్, మైతాపూర్ బీసీ మహిళ, తాట్లవాయి ఎస్సీ మహిళ, బోర్నపల్లి ఎస్సీ జనరల్, ఒడ్డెలింగాపూర్ ఎస్టీ జనరల్, అల్లీపూర్ జనరల్, కొత్తపేట జనరల్ మహిళ, కుమ్మరిపల్లి జనరల్ మహిళ, అయోధ్య జనరల్, కట్కాపూర్ జనరల్ కేటాయించారు.

సర్పంచ్ రిజర్వేషన్లు..

అల్యానాయక్‌తండా ఎస్టీ మహిళ, జగన్నాథపూర్ ఎస్సీ జనరల్, కైరిగూడెం ఎస్సీ మహిళ, మంక్యానాయక్‌తండా ఎస్సీ జనరల్, వస్తాపూర్ ఎస్సీ జనరల్, బోర్నపల్లి ఎస్సీ జనరల్, ఇటిక్యాల ఎస్సీ మహిళ, కుమ్మరిపల్లి ఎస్సీ జనరల్, మైతాపూర్ ఎస్సీ మహిళ, ఆలూరు బీసీ జనరల్, అయోధ్య బీసీ మహిళ, భూపతిపూర్ బీసీ మహిళ, చింతలూరు బీసీ మహిళ, కట్కాపూర్ బీసీ మహిళ, మూటపల్లి బీసీ మహిళ, సింగరావుపేట బీసీ మహిళ, కిష్టంపేట బీసీ జనరల్, ఒడ్డెలింగాపూర్ బీసీ జనరల్, శ్రీరాంనగర్ బీసీ జనరల్, తాట్లవాయి బీసీ జనరల్, రామాజీపేట బీసీ జనరల్, అల్లీపూర్ జనరల్ మహిళ, కొత్తపేట జనరల్ మహిళ, రామారావుపల్లి జనరల్ మహిళ, ఉప్పుమడుగు జనరల్ మహిళ, వీరాపూర్ జనరల్ మహిళ, కుర్మపల్లి జనరల్, ఒడ్డెర కాలనీ జనరల్, రాజనగర్ జనరల్, ధర్మాజీపేట జనరల్, దావన్‌పల్లి జనరల్, చెర్లకొండాపూర్ జనరల్ స్థానాలు కేటాయించారు.

దుర్గాదేవి మండపాల్లో మాజీ మంత్రి పూజలు


అమ్మవారిని దర్శించుకున్న జీవన్‌రెడ్డి

సారంగాపూర్: మాజీ మంత్రి జీవన్‌రెడ్డి సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని పలు గ్రామాల్లో శనివారం దుర్గాదేవి అమ్మవారి మండపాల్లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. ఆయన వెంట విండో చైర్మన్ పొల్సాని నవీన్‌రావు, మాజీ ఎంపిపి మసర్తి రమేశ్ తదితరులలున్నారు.

చెక్కు పంపిణీ

రాయికల్: మండలంలోని భూపతిపూర్‌లో మాజీమంత్రి జీవన్‌రెడ్డి చొరవతో వాసరి రాయమల్లుకు మంజూరైన రూ.1.20 లక్షల సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును శనివారం నాయకులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లాల రాజేందర్, గుర్రం మహేందర్, జక్కుల సాగర్, పాల్గొన్నారు.

పౌరహక్కుల దినోత్సవం

రాయికల్: మండలంలోని ఉప్పుమడుగులో శనివారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌ఐ పద్మయ్య మాట్లాడుతూ సమాజంలో ప్రతీ ఒక్కరు సమానులేనని తెలిపారు. ఎవరినైనా అంటరాని వారుగా చూస్తే చట్టరీత్యా చర్యలుంటాయన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు ముత్తయ్యగౌడ్ పాల్గొన్నారు.



కోరుట్ల రూరల్: పట్టణ శివారు జాతీయ రహదారి నుంచి బొమ్మెన వెళ్లే రోడ్డులో కోరుట్ల శివారులో ఇటీవల కొత్తగా పెట్రోల్ బంక్ నిర్మించారు. కాగా పెట్రోల్ బంకులో ఏర్పాటు చేసిన ఇంటర్ లాక్ టైల్స్ బీటీ రోడ్డు దగ్గరి వరకూ ఏర్పాటు చేయగా రోడ్డు డివైడర్లకు ఉపయోగించే కర్బ్ స్టోర్ బీటీ రోడ్డు వరకూ ఏర్పాటు చేయటంతో ఎదురెదురుగా వాహనాలు వస్తే రోడ్డు దిగే అవకాశం లేకుండా ఉంది. దీంతో ప్రమాదాలు చోటు చేసుకోవటంతో పాటు వరద నీళ్ల రోడ్డుపై చేరి రోడ్డు పాడయ్యే అవకాశం ఉందని ప్రయాణికులు పేర్కొంటున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
లక్ష్మీకాంత్, ఏఈ, ఆర్‌అండ్‌బీ, ఫోన్ నంబర్: 7702537843

మాలలు హక్కులు సాధించుకోవాలి

మల్లాపూర్:మాలలు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని జాతీయ మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు, జైభీమ్ సేవాదళ్ కన్వీనర్ ఆసాది పురుషోత్తం అన్నారు. మండలకేంద్రంలో మాల సేన సభ్యులతో సమావేశమయ్యారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలన్నారు. 5శాతం ఉన్న రిజర్వేషన్లను 6శాతానికి పెంచాలని, జీవో 99ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, మెట్‌పల్లి మండలాల మాలసేన అధ్యక్షులు పులేరి రాము, కారం ఇంద్రయ్య, దాసరి బాబు పాల్గొన్నారు.

నిరుపయోగంగా కళాశాల మైదానం


కాలేజ్ గ్రౌండ్‌లో గడ్డిని మేస్తున్న గొర్రెలు

కొడిమ్యాల: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నిరుపయోగంగా మారింది. కళాశాలకు సొంత మైదానం ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో వినియోగించకపోవడంతో గడ్డి మొలిచి పిచ్చి మొక్కలతో మూగజీవాలకు ఆవాసమైంది. మూత్రశాలాల వద్ద ఏపుగా గడ్డి పెరగడంతో విద్యార్థులను విష కీటకాలు కరిచే ప్రమాదం ఉంది. ఇటీవల జూనియర్ కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ సమస్యలు మాత్రం వెక్కిరిస్తూనే ఉన్నాయి. గత కొంతకాలంగా గ్రౌండ్ శుభ్రం చేయించకపోవడంతో గొర్లు మేస్తే నైనా చదునుగా మారి విద్యార్థులు ఆటలు ఆడుకునేందుకు అనువుగా తయారవుతోందని స్థానికులు మాట్లాడుకుంటున్నారు.

ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అండగా నిలవాలి


చెక్కు అందిస్తున్న సుజీత్‌రావు

మెట్‌పల్లి/ఇబ్రహీంపట్నం/మల్లాపూర్: వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు అండగా నిలవాలని పీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజీత్ రావు కోరారు. మెట్‌పల్లి పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో,ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలం మొగిలిపేటలో శనివారం పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారుఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్దన్ నాయకులు వాకిట సత్యంరెడ్డి, ఖుత్బూద్దీన్, ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతి, నాయకులు పాల్గొన్నారు.

యువతను మోసం చేసిన ప్రభుత్వం

మల్లాపూర్: రాజీవ్ వికాసం పథకంతో యువతకు ఉపాధి కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని అంబేడ్కర్ యువజన సంఘాల రాష్ట్ర నాయకుడు, అడ్వకేట్ ఎర్ర రమేశ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత మే నెలలో రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించి లక్షలాదిగా రాజీవ్ యువవికాసం దరఖాస్తులు స్వీకరించిందని, ఇంటర్వ్యూలు పూర్తి చేసి 5 నెలలు గడుస్తున్నా.. యువతకు రుణాలు అందించికపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజీవ్ వికాసం పథకాన్ని ఎన్నికల స్టంట్‌గా వినియోగించుకునేందుకే ప్రకటించినట్లుగానే అనుమానం కలుగుతుందని ఆరోపించారు. ఇది యువ వికాసం కాదని.. యువతను వంచనకు గురిచేయడమేనని దుయ్యబట్టారు. ప్రభుత్వం తక్షణమే లబ్ధిదారులకు ఉపాధి రుణాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

వాహనదారులను బేంబేలెత్తిస్తున్న శునకాలు


జాతీయ రహదారిపై శునకాలు

బుగ్గారం: శునకాలు జనావాసాల లోనే కాకుండా నిర్మానుష్య ప్రదేశాలలో,గ్రామాల శివారుల్లో సంచరిస్తూ ప్రజలను బేంబేలెత్తిస్తున్నాయి.రహదార్ల పక్కన సంచరిస్తూ వాహనాలపై వెళ్లే వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ధర్మపురి-జగిత్యాల మధ్యన గల జాతీయ రహదారిపై పలు చోట్ల కుక్కలు గుంపులుగా తిరుగుతూ వాహనాల వెంట పడుతున్నాయి.ముఖ్యంగా ద్విచక్రవాహనాల వెంటపడడంతో ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. అలాగే భారీ వాహనాలకు, కార్లకు అడ్డుగా వస్తుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.అధికారులు స్పందించి శునకాల కట్టడికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.